తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | శుక్రవారం-20- ఫిబ్రవరి- 2026 | సంపుటి : 3 | సంచిక : 263 | పేజీలు : 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


# కల్వల మల్లికార్జున్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుంట్ల కవిత

**మధురమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి**

**ముత్తారం గ్రామంలో కుటుంబ సభ్యులకు ఓదార్పు**

**సంతాపం తెలిపిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు**

**జనగామ, 19 ఫిబ్రవరి (తెలంగాణ ముచ్చట్లు):** పాలకుర్తి సాక్షి ప్రధాన ప్రతినిధి కల్వల మల్లికార్జున్ రెడ్డి తల్లి మధురమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కుటుంబాన్ని పరామర్శించారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి వెళ్లిన కవిత, మధురమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మిగతా 2లో..



## జీవశాస్త్ర రంగానికి పెద్దపీట

# చౌక మందులే లక్ష్యం

**ఏఐ, డేటా సెంటర్లకు మౌలిక సదుపాయాలపై దృష్టి**

**నిరుపేదలకు అందుబాటు ధరల్లో ప్రాణాధార ఔషధాలు**

**బయో ఏషియా 23 సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, 19 ఫిబ్రవరి (తెలంగాణ ముచ్చట్లు):** రాష్ట్రంలో ఏఐ మరియు డేటా సెంటర్ల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. జీవశాస్త్ర రంగంలో పరిశోధన, ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ తక్కువ ఖర్చుతో ఔషధాల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. బయో ఏషియా 23 అంతర్జాతీయ సదస్సులో మాట్లాడిన మంత్రి, నిరుపేదలకు చౌకగా ప్రాణాధార మందులు అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, పెట్టుబడుల సమన్వయంతో రాష్ట్రాన్ని జీవశాస్త్ర రంగంలో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఏఐ ఆధారిత పరిశోధనలు, డేటా ఆధారిత వైద్య పరిష్కారాలు భవిష్యత్ వైద్య రంగానికి దిశానిర్దేశం చేస్తాయని మంత్రి పేర్కొన్నారు.



పరిశ్రమలు, శాస్త్రవేత్తలు, విద్యాసంస్థలు కలిసి పనిచేస్తే ఔషధ రంగంలో నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని వివరించారు. తెలంగాణను జీవశాస్త్ర, ఔషధ రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని మంత్రి తెలిపారు. సమగ్ర ప్రణాళికతో జీవశాస్త్ర రంగాన్ని బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన, అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు.

## తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌పై

# జాతీయ నాయకత్వంతో సీఎం భేటీ

**తెలంగాణ అభివృద్ధి పథంపై సుదీర్ఘ చర్చ**

**కీలక వాగ్దానాల అమలుపై సమగ్ర వివరణ**

**సమగ్ర, సమాన అభివృద్ధికి అంకితభావం పునరుద్ఘాటన**



**న్యూఢిల్లీ, 19 ఫిబ్రవరి (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ అభివృద్ధి పథాన్ని మరింత వేగవంతం చేయాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేబినెట్ సహచరులు, రాష్ట్ర సీనియర్ నాయకులతో కలిసి న్యూఢిల్లీలో పార్టీ జాతీయ నాయకత్వాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర చర్చలు జరిగాయి.

ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మల్లికార్జున ఖర్గే మరియు రాహుల్ గాంధీలను కలసి 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్, దాని వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై సుదీర్ఘంగా చర్చించింది. ప్రభుత్వ ప్రాధాన్యతలు, ఎన్నికల వాగ్దానాల అమలు, విధానపరమైన నిర్ణయాలు, అభివృద్ధి పురోగతి, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు, నిర్మాణాత్మక సంస్కరణలపై అధిష్ఠానానికి ముఖ్యమంత్రి సమగ్ర నివేదిక అందించారు. డిసెంబర్ రెండువేల ఇరవై మూడు నుంచి అమలవుతున్న 'ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం' కింద మహిళలు, రైతులు, యువత సాధికారత కోసం చేపట్టిన చర్యలను వివరించారు. సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి పట్ల ప్రభుత్వ అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తూ రాష్ట్రంలోని అన్ని వర్గాల నుంచి లభిస్తున్న ప్రజా మద్దతును ప్రస్తావించారు. జాతీయ నాయకత్వం ఇచ్చిన మార్గదర్శకత్వం తెలంగాణను సమగ్ర, సమాన అవకాశాల రాష్ట్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి మరింత బలం చేకూర్చుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమన్వయంతో పని చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# గూగుల్ సెర్చ్‌లపై గుడ్డి నమ్మకం వద్దు

- సెర్చ్ ఫలితాల్లో టాప్‌లో కనిపించినా జాగ్రత్త
- ఎస్ఈవో, పెయిడ్ ప్రకటనలతో నకిలీ సైట్లు
- అప్రమత్తతే సైబర్ మోసాలకు కవచం
- సీపీ సజ్జనార్ హెచ్చరిక

**హైదరాబాద్, 19 ఫిబ్రవరి (తెలంగాణ ముచ్చట్లు):** సాంకేతికత పెరిగిన ఈ కాలంలో చిన్న సమాచారం కోసం కూడా సెర్చ్ ఇంజిన్లను ఆశ్రయించడం సాధారణమైందని, అయితే అదే అలవాటు ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారిందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ హెచ్చరించారు. సెర్చ్ ఫలితాల్లో అగ్రస్థానంలో కనిపించినంత మాత్రాన అది అసలైన, సురక్షితమైన వెబ్‌సైట్ అని నమ్మకూడదని ప్రజలకు సూచించారు.

మిగతా 2లో..





## బాల్క సుమన్ అరెస్టుపై

# హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

- ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్‌ను పరామర్శ
- క్యాతన్‌పల్లి ఎన్నికలపై కాంగ్రెస్‌పై ఆరోపణలు
- రాజ్యాంగ పరిరక్షణపై గవర్నర్ స్పందించాలని డిమాండ్

**ఆదిలాబాద్, 19 ఫిబ్రవరి (తెలంగాణ ముచ్చట్లు):** ఆదిలాబాద్ సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, బాల్క సుమన్‌తో పాటు రాజిరెడ్డి, అనిల్ లక్ష్మీకాంత్‌లను ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆరోపించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోనే జైళ్లు ఉన్నప్పటికీ వారిని దూర ప్రాంతమైన ఆదిలాబాద్‌కు తరలించడం కక్షపూరిత చర్య అని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజార్టీ ఉన్నప్పటికీ, చైర్మన్ ఎన్నికను కావాలనే అడ్డుకున్నారని ఆరోపించారు. పోలీసు బందోబస్తు లేకుండా చేసి ఎన్నిక వాయిదా పడేలా కుట్ర పన్నారని తెలిపారు. దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యాలు జరిగాయని, ఫిర్యాదు చేసేందుకు వెళ్లినా పోలీసులు కేసులు నమోదు చేయలేదని అన్నారు.

మిగతా 2లో..

# తెలంగాణ ఎవరి జాగీరు కాదు: కడియం శ్రీహరి ధ్వజం

- జాతిపిత దేశానికి మహాత్మాగాంధీ మాత్రమేనని వ్యాఖ్య
- తెలంగాణ ఉద్యమం అందరిదని స్పష్టం
- కేసీఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన ఎమ్మెల్యే

**హైదరాబాద్, 19 ఫిబ్రవరి (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ సెంటిమెంట్‌ను వాడుకుని ఇంకా ఎన్ని రోజులు రాజకీయం చేస్తారని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావుపై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశానికి జాతిపిత ఒకరేనని, అది మహాత్మాగాంధీ మాత్రమేనని పేర్కొన్నారు. తెలంగాణ ఎవరి జాగీరు కాదని, తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ జాతిపిత ఎలా అవుతారని ప్రశ్నించారు. జాతిపిత అని చెప్పుకోవడం సరికాదని, ప్రజల్లోకి వచ్చి సమస్యలపై స్పందించాలని సూచించారు. తన పాలనలో అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాల వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారని విమర్శించారు. ప్రజలు అధికారంలో నుంచి దింపినప్పటికీ



ఇంకా అహంకారం తగ్గలేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకున్నారని, ఇకపై సెంటిమెంట్ రాజకీయాలు పనిచేయవని కడియం శ్రీహరి పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# గూగుల్ సెర్చ్‌లపై గుడ్డి నమ్మకం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

సైబర్ మోసగాళ్లు ఇప్పుడు సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ టెక్నిక్‌లు, చెల్లింపు ప్రకటనలను వినియోగిస్తూ బ్యాంకులు, ప్రభుత్వ పోర్టల్స్, ప్రముఖ వాణిజ్య సంస్థల పేర్లతో అచ్చుగుద్దినట్టు కనిపించే నకిలీ ఫిషింగ్ వెబ్‌సైట్లను సృష్టిస్తున్నారని తెలిపారు. వినియోగదారులు కస్టమర్ కేర్ నంబర్లు లేదా ప్రభుత్వ పథకాల కోసం వెతికినప్పుడు ఈ నకిలీ సైట్లు ముందువరుసలో కనిపించేలా చేస్తున్నారు. అనే గుర్తులను గమనించకపోతే మోసానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి వెబ్‌సైట్లు ఓపెన్ చేసిన వెంటనే వ్యక్తిగత వివరాలు, లాగిన్ సమాచారం, బ్యాంక్ కార్డ్ నంబర్లు, సీవీవీ, ఓటీపీ వంటి సున్నితమైన వివరాలు నమోదు చేయమని కోరుతాయని తెలిపారు. ఆ వివరాలు అందగానే ఖాతాల్లోని డబ్బులు క్షణాల్లో మాయమవుతాయని హెచ్చరించారు. అంతేకాకుండా గుర్తింపు పత్రాల దుర్వినియోగం జరిగి ఐడెంటిటీ దొంగతనం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో వెబ్‌సైట్ చిరునామాను జాగ్రత్తగా పరిశీలించాలని, స్పెల్లింగ్ తేడాలను గమనించాలని సూచించారు. తెలిసిన అధికారిక చిరునామాను నేరుగా టైప్ చేసి ఓపెన్ చేయడం సురక్షితమని పేర్కొన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు అనిపిస్తే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలని లేదా అధికారిక పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్ ప్రపంచంలో అప్రమత్తతే మనకు అసలైన రక్షణ కవచమని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.

# ఎఐయు సెంట్రల్ జోన్ ఉపకులపతుల సమావేశాన్ని ప్రారంభించిన గవర్నర్

- ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభం
- జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో విశ్వవిద్యాలయాల కీలక పాత్ర
- పరిశోధన, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న పిలుపు




**హైదరాబాద్, 19 ఫిబ్రవరి (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రధాన అతిథిగా హాజరై ఎఐయు సెంట్రల్ జోన్ ఉపకులపతుల సమావేశం 2025-26ను ఘనంగా ప్రారంభించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం టాగోర్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించింది. సెంట్రల్ జోన్‌కు చెందిన వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, విద్యా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గవర్నర్ తన ప్రసంగంలో జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో విశ్వవిద్యాలయాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనాభివృద్ధి, సమగ్ర విద్యా విధానాల అమలుతో ఉన్నత విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. దేశ విద్యా విధాన లక్ష్యాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలు ముందడుగు వేయాలని, విద్యా సంస్థల మధ్య సమన్వయం, సహకారం పెంపొందించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. సంస్థాగత ప్రతిష్ఠను పెంచే విధంగా నాణ్యమైన విద్య, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. భారత ఉన్నత విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలంటే సమిష్టి కృషి అవసరమని గవర్నర్ పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, జాతీయ ప్రాధాన్యతలతో అనుసంధానం ద్వారా దేశ భవిష్యత్తును నిర్మించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో ఈటెల రాజేందర్

- మునీరాబాద్‌లో శివాజీ విగ్రహానికి ఘన నివాళి
- బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమం
- యువతకు శివాజీ స్ఫూర్తిని అందించాలని పిలుపు




**మేడ్చల్ మల్కాజిగిరి, 19 ఫిబ్రవరి (తెలంగాణ ముచ్చట్లు):** హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మునీరాబాద్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు పి విక్రమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, కృష్ణ గౌడ్, అధ్యక్షుడు కావేరి శ్రీధర్ తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని ఎంపీ పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ సేవలో ముందుండాలని యువతకు పిలుపునిచ్చారు.

# పోటీ పరీక్షార్థులకు “వారధి”.. ఉద్యోగార్థులకు “సారథి”

- సిద్దిపేట యువత కోసం ప్రత్యేక “హరీష్ అన్న ఉద్యోగ యాప్”
- ఉచిత ఆన్‌లైన్ తరగతులు, నమూనా ప్రశ్నాపత్రాలు అందుబాటులో
- శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాప్ ప్రారంభం




**సిద్దిపేట, 19 ఫిబ్రవరి (తెలంగాణ ముచ్చట్లు):** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలవాలనే లక్ష్యంతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేకంగా “హరీష్ అన్న ఉద్యోగ యాప్”ను రూపొందించారు. హైదరాబాద్ వెళ్లి కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా, ఇంటి వద్ద నుంచే ఉచితంగా ఆన్‌లైన్ తరగతులు వినే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ యాప్‌ను తన స్వంత ఖర్చులతో రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే వెయ్యి మందికి పైగా నిరుద్యోగ యువత ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ యాప్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన 57 రకాల పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి అవకాశం ఉంటుంది. సుమారు రెండు వేల గంటల వీడియో పాఠాలు, 400 నమూనా ప్రశ్నాపత్రాలు, నాలుగు వేల అధ్యయన పత్రాలు అందుబాటులో ఉంటాయి. రీజనింగ్, గణితం, ఆంగ్లం, సమకాలీన అంశాలు, చరిత్ర, రాజనీతి, ఆర్థికశాస్త్రం, భూగోళ శాస్త్రం తదితర ప్రధాన అంశాలపై పాఠాలు ఉంటాయి. తెలుగు, ఆంగ్ల భాషల్లో వీటిని వీక్షించే సదుపాయం కల్పించారు. ఉద్యోగ ప్రకటనలు, క్యాంపస్ నియామకాల సమాచారాన్ని కూడా యాప్‌లో పొందుపరిచారు. మొదటి విడతలో సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన వెయ్యి మంది యువతకు ఏడాది పాటు యాక్టివేషన్ సదుపాయం కల్పించనున్నారు. ఒకసారి నమోదు చేసుకుంటే ఎన్నిసార్లైనా వీడియోలు వీక్షించవచ్చు. రోజువారీ పరీక్షలు నిర్వహించబడతాయి. సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తారు. ఒక్కో విద్యార్థి కోచింగ్, వసతి ఖర్చుల రూపంలో దాదాపు యాభై వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతున్న నేపథ్యంలో ఈ యాప్ ద్వారా ఆర్థిక భారం తగ్గుతుందని హరీష్ రావు పేర్కొన్నారు. గతంలో గ్రూప్ 1, గ్రూప్ 2, పోలీస్ కానిస్టేబుల్, ఉపాధ్యాయ అర్హత పరీక్షల కోసం ఉచిత శిక్షణ అందించినట్లు గుర్తుచేసిన హరీష్ రావు, అదే స్ఫూర్తితో సాంకేతిక వేదిక ద్వారా యువతకు మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఈ యాప్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# కల్వాల మల్లికార్జున్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మల్లికార్జున్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మధురమ్మ మరణంపై సంతాపం వ్యక్తం చేసిన కవిత, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి దుఃఖాన్ని పంచుకుంటూ ఓదార్చారు.





# బాల్క సుమన్ అరెస్టుపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్యం సేవించి వచ్చినప్పటికీ చర్యలు తీసుకోలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. పోలీసుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, చట్టాన్ని అతిక్రమించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రజా తీర్పును కాలరాయడం సరికాదని హరీశ్ రావు హెచ్చరించారు.

రాబోయే రోజుల్లో ప్రజల తరపున పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు. పోలీసు అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించాలని, అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని సూచించారు.



# స్థానిక సంస్థల విజయం అనంతరం ఢిల్లీలో కాంగ్రెస్ సమీక్ష

- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం
- రాహుల్ గాంధీ సమక్షంలో రాష్ట్ర నేతలు
- ప్రజా హామీల అమలు, 2029 లక్ష్యాలపై దిశానిర్దేశం

**న్యూఢిల్లీ, 19 ఫిబ్రవరి (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంపై ఢిల్లీలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షత వహించగా, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సమక్షంలో చర్చలు సాగాయి.

ఈ సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై సమగ్ర విశ్లేషణ జరిపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజా ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు ఇచ్చిన హామీలను వేగంగా అమలు చేయడం, సంక్షేమ పథకాల ప్రభావాన్ని పెంచడం వంటి అంశాలపై నాయకత్వం స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే మాటలకంటే పనులు ముందుండాలని సూచించినట్లు వెల్లడించారు. అలాగే 2029 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నిర్మాణాన్ని బలపరచడం, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయాన్ని పెంచడం, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను విస్తరించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేలా కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును కలిసిన అలియాబాద్ చైర్‌పర్సన్

**మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మరియు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్లను దుల్లపల్లిలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శిరీష కృష్ణారెడ్డి వారికి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం మాట్లాడిన చైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డి తన ఎన్నికల విజయానికి తోడ్పడిన నాయకుల సహకారం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. తమపై ఉంచిన విశ్వాసా



నికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ శిరీష కృష్ణారెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్ఎఫ్‌సీ కాంట్రాక్ట్ కార్మికులకు అండగా ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**ఉప్పల్, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఎన్ఎఫ్‌సీ కాంట్రాక్ట్ కార్మికులకు అండగా నిలిచారు. న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్ఎఫ్‌సీ)లో పని చేస్తున్న సుమారు 350 మంది కాంట్రాక్ట్ కార్మికులు బకాయి జీతాలు మరియు ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ నిన్న ఉదయం నుంచి సమ్మెకు దిగిన విషయం తెలిసిందే.కార్మికుల పిలుపు మేరకు ఎన్ఎఫ్‌సీ కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర ప్రభుత్వ కార్మిక మంత్రిత్వ శాఖ అధికారులు, ఎన్ఎఫ్‌సీ ఉన్నతాధికారులు మరియు కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ చర్చల్లో ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ స్వయంగా పాల్గొని కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.చర్చల అనంతరం సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బకాయి జీతాలను తక్షణమే చెల్లించడం, కార్మిక సంక్షేమానికి సంబంధించిన అంశాలపై స్పష్టమైన హామీలు ఇవ్వబడినట్లు తెలిసింది.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికుల హక్కులు మరియు సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామ్ ప్రదీప్ మునుగంటి, కంకుల రజినీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి ఎమ్మెల్యేను కలిసిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

- రెగ్యులరైజేషన్‌పై వినతి

**వనపర్తి,ఫిబ్రవరి19(తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధుల సమావేశం కార్యక్రమంలో భాగంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నివాసంలో భేటీ అయ్యారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న తమకు ఆరోగ్య ప్రయోజనాలు, ఉద్యోగ భద్రత లేవని వారు వివరించారు.కరోనా కాలంలో ఇతర విభాగాల కంటే ముందుండి సేవలందించినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. ఇతర ఏడు రాష్ట్రాల్లో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ జరిగిందని, అదే విధంగా తమ రాష్ట్రంలో కూడా ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని విన్నవించారు.ఉద్యోగాల రెగ్యులరైజేషన్ వల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని కూడా వివరించారు. వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని



ని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాజా హుస్సేన్, జె గౌడ్ నాయక్, నవీన్ కుమార్, కవిత, సురేఖ, కరుణాకర్, సందీప్, ఉషమ్మ తదితర ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ నేతలపై కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు

- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఘాటు వ్యాఖ్యలు

**స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

మాజీ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బిఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశానికైనా, రాష్ట్రానికైనా ఒకరే జాతిపిత ఉన్నారని, ఆయనే మహాత్మా గాంధీ అని స్పష్టం చేశారు. ఇతరులను జాతిపితగా పేర్కొనడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు.

జఫర్ గడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం మరియు స్టేషన్ ఘనపూర్ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జఫర్ గడ్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ.15,01,740 విలువైన చెక్కులు, స్టేషన్ ఘనపూర్ మం



డలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు రూ.28,03,248 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 43 మంది లబ్ధిదారులకు రూ.43,04,988 మొత్తాన్ని అందజేశారు.

అనంతరం మాట్లాడుతూ మాజీ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బిఆర్ఎస్ నాయకులు అధికారాన్ని కుటుంబ హక్కుగా భావిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో అసభ్య పదజాలంతో విమర్శలు చేస్తున్నారని, అందుకే ప్రజలు ఓటు రూపంలో తిప్పికొట్టారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.

కల్వకుంట్ల కుటుంబంపై అవినీతి, అక్రమాల ఆరోపణలు చేస్తూ 2014కు ముందు, తరువాత వారి ఆస్తుల వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఒక్కరి కృషి ఫలితం కాదని, ప్రజలు, విద్యార్థులు, యువత, మేధావుల సమిష్టి ఉద్యమ ఫలితమని చెప్పారు. తెలంగాణ పేరుతో భావోద్వేగ రాజకీయాలు ఎంతకాలం చేస్తారని ప్రశ్నించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని, ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో 50 శాతం పైగా ఓట్లు, 70 శాతం పైగా స్థానాలు సాధించడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తామని, వచ్చే రెండేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు ప్రజలకు సేవాభావంతో పని చేయాలని, ప్రజల నుండి రూపాయి ఆశించకుండా బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. అందరం కలిసి నియోజకవర్గాన్ని అవినీతి రహిత, అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మేఘన్న అభయహస్తం

**పెద్దమందడి,ఫిబ్రవరి19(తెలంగాణ ముచ్చట్లు):**

పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన దంతనూర్ రమేష్ (50), తండ్రి రాములు, మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా మృతిచెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇంటి పెద్దను కోల్పోయిన ఆ పేద కుటుంబం పుట్టెడు దుఃఖంలో ఉండగా, స్థానిక నాయకులు విషయం తెలుసుకుని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, మేఘన్న అభయహస్తం కార్యక్రమం ద్వారా ఆ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండాలని నిర్ణయించారు.



తన ప్రతినిధులుగా కాంగ్రెస్ నాయకులను పంపించి, మృతుడి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద రూ.5,000/రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మృతుడి నివాసానికి చేరుకున్న కాంగ్రెస్ నాయకులు రమేష్ భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూర్య రవి, ఉప సర్పంచ్ బోయిని ఉషన్న యాదవ్, మాజీ ఎంపీటీసీ బుచ్చన్న, మాజీ సర్పంచ్ కుడుకుంట్ల వెంకటస్వామి, వార్డ్ మెంబర్లు వాకిటి రమేష్, నీలం రవి, కొమ్ము సత్యనారాయణ, టీఎంఆర్, అలాగే కాంగ్రెస్ శ్రేణులు రాఘవేంద్ర, రామాంజనేయులు, గొడుగు రాజశేఖర్, జంగం శివ, గొల్ల మొగిలి, మన్యం, మేస్త్రీ జానీ, శ్రీను, ఇరామోని సత్యనారాయణ, గొడుగు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.కష్టకాలంలో స్పందించి ఆర్థికంగా అండగా నిలిచిన ఎమ్మెల్యేకు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే నాయకత్వం ఉండటం తమ అదృష్టమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ఘన ఏర్పాట్లు

- అధికారుల సమీక్షా సమావేశం నిర్వహణ

**స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

ఘనపూర్ స్టేషన్ నియోజకవర్గంలో సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్. వెంకన్న ఆధ్వర్యంలో, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి ఆర్. ప్రేమలత సమక్షంలో అన్ని మండలాల తహశీల్దార్లు మరియు బంజారా కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఫిబ్రవరి 24న పద్మావతి గార్డెన్ లో నిర్వహించనున్న సంత్ సేవా



లాల్ మహారాజ్ జయంతి వేడుకల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు.

వేడుకలకు భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రత, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, విద్యుత్, వేదిక నిర్మాణం, వాహనాల పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

సమావేశంలో జిల్లా సహాయ గిరిజనాభివృద్ధి అధికారిణి హసీనా బేగం, ట్రెయినీ జిల్లా పంచాయతీ అధికారి ఎ. నవీన్, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, రవిందర్, సదానందం, విజయ్ కుమార్, కోమి పాల్గొన్నారు. అలాగే బంజారా కమిటీ సభ్యులు భిక్షపతి నాయక్, స్వామి నాయక్, కొమురెల్లి నాయక్, హుస్సేన్ నాయక్, శంకర్ నాయక్, మొగిళి నాయక్, ప్రకాష్ నాయక్, కృష్ణ నాయక్ తదితరులు హాజరయ్యారు.

జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.



# విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం ..

- నూతనకల్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తా ..
- జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి

**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 18 (తెలంగాణ ముచ్చట్లు)**

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి అన్నారు. తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామంలో ఉన్న గవర్నమెంట్ స్కూల్ నందు పదో తరగతి విద్యార్థులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సామాజిక సంస్థలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్తే లుపుట్ట శ్రీదేవి, ఉపసర్పంచ్ తెనాలి సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు వెంకటయ్య, రమేష్, వార్డు సభ్యులు, ప్రధాన ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటితో ఆరోగ్య భద్రత

- సర్పంచ్ చిట్యాల వెంకటయ్య

**పెద్దమందడి,ఫిబ్రవరి19(తెలంగాణ ముచ్చట్లు):**

మిషన్ భగీరథ త్రాగునీరు వినియోగంతో గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వీరాయిపల్లి గ్రామ సర్పంచ్ చిట్యాల వెంకటయ్య అన్నారు. పెద్దమందడి మండలం లోని వీరాయిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన జల్ జవాద్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ త్రాగునీటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే శుద్ధి చేసిన త్రాగునీటిని వినియోగించుకోవాలని సూచించారు. శుభ్రమైన నీరు ఆరోగ్యానికి మేలు చేస్తుందని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తోందని తెలిపారు.అదేవిధంగా మిషన్ భగీరథ అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొని త్రాగునీటి వినియోగంపై వివరాలు తెలియజేశారు.ప్రతి కుటుంబం మిషన్ భగీరథ నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితో పాటు మిషన్ భగీరథ ఇన్‌ట్రా డీఈఈ హరిష్ కుమార్, గ్రేడ్ డీఈఈ విజయ్ కుమార్, ఇన్‌ట్రా ఏఈఈ హరి ప్రకాష్, గ్రేడ్ ఏఈఈ కామిల్, ఏఈఈ శుక్ల, ఫీల్డ్ అసిస్టెంట్ రహీం, గ్రామ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# వైరా క్రాంతి కళాశాలలో ఘనంగా" వీడ్కోలు సభ ..

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 19
(తెలంగాణ ముచ్చట్లు)

వైరా స్థానిక ఎస్ ఆర్ఠాగూర్ విద్యా సంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల లో మొదటి సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ గలిగి సేవాభావం కలిగి అంకిత భావంతో చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని పరోక్షంగా దేశ అభివృద్ధికి శాస్త్రీయ పద్ధతిలో తోడ్పడాలని,. ప్రపంచ దేశాల విద్య అవకాశాలను వినియోగించు కొని ప్రపంచీకరణ నేపథ్యంలో పోటీని తట్టుకోవాలని, ఆ రకంగా మీ తల్లిదండ్రులు మంచి పేరు తేవాలనిఅభిప్రాయపడ్డారు. అనంతరం మొదటి సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, ఎన్ఎస్ఎస్ రెగ్యులర్ కార్యక్రమాలలో చొరవ చూపిన విద్యార్థులకు, ఆటలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు, ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం విద్యార్థులు ఆట పాట నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లింగారావు, మజీద్, వేణు, నాగలక్ష్మి, చైతన్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తల్లాడ సొసైటీఅవకతవకలపై చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మలకు ఫిర్యాదు చేసిన..

- వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 19
(తెలంగాణ ముచ్చట్లు)

తల్లాడ ప్రాథమిక వ్యవసాయక పరపతి సంఘం లో ఇచ్చిన అప్పులలో జరిగిన అవకతవకల గురించి సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ తో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి వినత పత్రం అందించారు. ఈ వినత పత్రాన్ని చూసి సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు వెంటనే సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పలువురు ఉన్నారు.

# రాయితీపై వ్యవసాయ రోటావేటర్లు .. ట్రాక్టర్ పనిముట్లు కు దరఖాస్తులు చేసుకోవాలి..

- మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 19
(తెలంగాణ ముచ్చట్లు)



తల్లాడ మండలంలో రాయితీపై వ్యవసాయ రోటావేటర్లు మరియు ట్రాక్టర్ పనిముట్లు .2025 26 ఆర్థిక సంవత్సరానికి గానూ, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా, తల్లాడ మండలానికి రాయితీపై 8 రోటావేటర్లు మరియు 11 ట్రాక్టర్ పనిముట్ల కు బడ్జెట్ రావడం జరిగింది. కావలసిన రైతులు ది.20.02.2026 సాయంత్రం 5 గంటలలోపు, వ్యవసాయ అధికారి కా ర్యా ల యం (తల్లాడ రైతు వేదిక ) తల్లాడ నందు, దరఖాస్తు ఫారంతో పాటు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్సీ అగ్రికల్చర్ పర్పస్), ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం (నకళ్ళు), పాసుపోర్ట్ ఫోటోలు తో దరఖాస్తు చేసుకోవాలని తల్లాడమండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా టిడబ్ల్యూజెఎఫ్ డైరీ ఆవిష్కరణ

వనపర్తి,ఫిబ్రవరి19(తెలంగాణ ముచ్చట్లు):



వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం టిడబ్ల్యూజెఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి డైరీని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేయాలని, వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. టిడబ్ల్యూజెఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలు జర్నలిస్టులకు దిశానిర్దేశం చేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు. డైరీ ఆవిష్కరణ అనంతరం సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి సహకారం అందించాలని కోరారు.కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో ముగిసింది.

# తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి

ఏ ఎస్ రావు నగర్, ఫిబ్రవరి 19
(తెలంగాణ ముచ్చట్లు):



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం కమలానగర్ కార్యాలయంలో సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. శివాజీ చిత్రపటానికి తెలుగు పండిట్ లక్ష్మయ్య, యువజన నాయకుడు శశాంక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ గొప్ప పోరాటయోధుడని కొనియాడారు. మొగులులకు వ్యతిరేకంగా పోరాడి సామ్రాజ్యాన్ని నిర్మించారని పేర్కొన్నారు. అన్ని సామాజిక వర్గాల అభివృద్ధికి కృషి చేసిన పరిపాలకుడిగా ఆయన నిలిచారని తెలిపారు. అట్టడుగు వర్గాలకు సైన్యంలో అవకాశాలు కల్పించడంతో పాటు ముస్లింలను కూడా సైన్యాధికారులుగా నియమించుకున్నారని గుర్తుచేశారు. మహిళలకు పూర్తి రక్షణ కల్పించిన శాసకుడిగా చరిత్రలో నిలిచారని అన్నారు.శివాజీ చరిత్రను సాధికారంగా అధ్యయనం చేసి వెలుగులోకి తెచ్చిన మహనీయుల్లో జ్యోతిరావు పూలే ప్రముఖులని తెలిపారు.అనంతరం బి.ఆర్. అంబేద్కర్ కూడా శివాజీ జయంతి ఉత్సవాలను కొనసాగించారని పేర్కొన్నారు.సామాజిక ఉద్యమ నేత జయరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో మత విద్వేషాలను ప్రోత్సహించడం దుర్మార్గమని, ప్రజలంతా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలుగు పండితులు లక్ష్మయ్య, రుక్మయ్య, ఎం.భాస్కర్ రావు, రవి తదితరులు ప్రసంగిస్తూ శివాజీ చూపిన మార్గంలో మతసామరస్యాన్ని కాపాడుకోవాలని కోరారు.అనంతరం సభ్యులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, గౌసియా, అంజలి, ఉమామహేశ్వరరావు, నవతెలంగాణ రవి, వెంకటేశ్వరరావు, మహేష్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా సీఐటీయూ ఘన నివాళులు

నాగారం, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):




పోరాటయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా నాగారం ఎస్వీ నగర్ రోడ్ నెంబర్-5లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ డబ్ల్యూ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మరియు సీఐటీయూ కీసర మండల నాయకులు చింతకింది అశోక్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బ్రాహ్మణాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించిన మహానుభావుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు. బీసీ సామాజిక వర్గాల నుంచి అధికారంలోకి వచ్చిన శివాజీ మహారాజ్ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. తన రాజ్యంలో మెహర్ వంటి అట్టడుగు వర్గాల వారికి సైన్యంలో సముచిత స్థానం కల్పించడంతో పాటు ముస్లింలను కూడా సైన్యాధికారులుగా నియమించి మతసామరస్యానికి ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. మహిళలకు పూర్తి రక్షణ కల్పించిన పాలకుడిగా శివాజీ చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు.సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే తన సామాజిక ఆలోచనలకు శివాజీ మహారాజ్ నుంచి స్ఫూర్తి పొందారని తెలిపారు. శివాజీ జయంతి ఉత్సవాలను మొదటిసారిగా ఘనంగా నిర్వహించిన వారిలో జ్యోతిరావు పూలే ముందుండగా, తరువాత బి.ఆర్. అంబేద్కర్ కూడా ఆ సంప్రదాయాన్ని అనుసరించారని అన్నారు. నేటి సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టడం దుర్మార్గమని, దానికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. శివాజీ రూపొందించిన మతసామరస్య మార్గాన్ని కొనసాగించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళులర్పించినట్లవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కే. అనిల్ కుమార్, ఎం. నరసింహారెడ్డి, ఏ. శ్రీనివాస్, హేమంత్, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ సునీత రెడ్డిని కలిసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

శ్రీధర్ రెడ్డి హత్యకేసు విచారణ వేగవంతం చేయాలని వినతి

వనపర్తిఫిబ్రవరి19( తెలంగాణ ముచ్చట్లు):






మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం జిల్లా ఎస్పి సునీతా రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి బి.ఆర్.ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి హత్యకు రెండేళ్లు గడిచినా కుటుంబానికి న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఈ కేసులో విచారణను వేగవంతం చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.అధికారులు మారుతున్నప్పటికీ కేసు పురోగతి కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రత్యేక పరిస్థితుల్లో కిందిస్థాయి అధికారులు ఒత్తిడులకు లోనై పార్టీ నాయకులపై అవసరం లేకుండానే అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు.ఇటువంటి ఘటనలను నివారించి న్యాయబద్ధంగా వ్యవహరించాలని కోరారు.ఈ విషయాలపై ఎస్పీ సునీతా రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తదుపరి పెబ్బేరు ప్రాంత నాయకులు జిల్లా ఎస్పీకి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు.నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, మాజీ చైర్మన్ కరుణశ్రీ, శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కర్రిస్వామి, శివరామ్ రెడ్డి, దొడ్ల రాములు, ఎద్దుల సాయి కుమార్, జాత్ర నాయక్, పానుగంటి విజయ్ మోహన్, ఎం. రమేష్, టి. కురుమయ్య, అబ్దుల్ మహమూద్, సయ్యద్ జమీల్, చిట్యాల రాము తదితరులు హాజరయ్యారు.

# కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం

**శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం తరఫున జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ శాఖ, మీడియాకు కృతజ్ఞతలు**

కీసరగుట్ట, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం లో నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తుల అపార స్పందనతో విజయవంతంగా ముగిశాయి. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, డి.ఆర్.ఓ., జిల్లా అధికార యంత్రాంగానికి దేవస్థానం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కీసర ఆర్డీవో, తహసీల్దార్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్, కీసర డిప్యూటీ కమిషనర్ల సేవలను అభినందించారు.భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లలో కీలక పాత్ర పోషించిన మల్కాజిగిరి పోలీస్ కమిషనర్, డీసీపీ, ఏసీపీ, ట్రాఫిక్ డీసీపీ, ట్రాఫిక్ ఏసీపీ, కీసర పోలీస్ సిబ్బంది, ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివకుమార్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మహోత్సవాల నిర్వహణలో భాగస్వాములైన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మరియు కార్యక్రమాలను ప్రజలకు చేరవేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు దేవస్థానం కృతజ్ఞతలు తెలిపింది.శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులు అందరికీ ఎల్లప్పుడూ ఉండాలని దేవస్థానం ప్రతినిధులు ఆకాంక్షించారు.




# పెద్దమందడిలో నిరుపేద వృద్ధులకు టిఫిన్ బాక్సుల పంపిణీ

పెద్దమందడి,ఫిబ్రవరి19(తెలంగాణ ముచ్చట్లు):

పెద్దమందడి మండల కేంద్రంలో నిరుపేద వయోవృద్ధులకు టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు.చేయూత ఆశ్రమం ఆధ్వర్యంలో మణిగిల్ల తిరుపతి రెడ్డి, శివకుమార్ యాదవ్, రాజ్ కుమార్ దాతల సహకారంతో తొమ్మిది మందికి టిఫిన్ బాక్సులను తహసిల్దార్ పాండు నాయక్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ పాండు నాయక్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇంటి వద్దకే వెళ్లి రోజుకు రెండు పూటల భోజనం అందిస్తున్న కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.చేయూత ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మరిన్ని దాతలు ముందుకు వచ్చి నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇంకా మంచి సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూర్య రవి, మాజీ జెడ్పీటీసి వెంకటస్వామి, మణిగిల్ల మాజీ సర్పంచ్ మద్దిలేటి, చీకరుచెట్టు తండా మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, మణిగిల్ల శివ యాదవ్, రవీందర్ రెడ్డి, ముప్పారి సురేష్, గ్రామస్తులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.





# కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులకు ఘన సత్కారం

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి19(తెలంగాణ ముచ్చట్లు)

వైరా డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా భావంతో ముందుకు సాగుతున్న 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు కు ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. వైరా మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలుపొందిన 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు డాక్టర్లు స్థానికులు మాట్లాడుతూ.... సామాన్య ప్రజల ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచిన ఈ విజయాలు వైరా 20 వార్డు అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందిన మహిళా నాయకులు ప్రజా సేవలో మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, వైరా మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, కాంగ్రెస్ పెద్దల సహకారంతో వైరా 20 వార్డు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన లక్ష్యమని పేర్కొన్నారు. కౌన్సిలర్ వరలక్ష్మి కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. వైరా లో మహిళా నాయకత్వానికి ఇది కొత్త ఊపిరి నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుత గాని జైపాల్ స్వప్న దంపతులు,పూవ్వాళ్ళ రాము, తోలూరి కృష్ణ, వైరా డాక్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కోటయ్య, మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ సతీష్, డాక్టర్ భార్గవ్, డాక్టర్ భాస్కర రావు, డాక్టర్ పెరమళ్ళ కృష్ణమూర్తి, డాక్టర్ వాసు, డాక్టర్ భాస్కరరావు, డాక్టర్ శ్రీ హర్ష,ఏ డాక్టర్ రాజేశ్వరి డాక్టర్ హరిత లగడపాటి ప్రభాకర్ రావు తోటకూర శ్రీకాంత్ మదన్ కొనతల ఉమా శంకర్ హాస్పటల్ సిబ్బంది. 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు మహిళలు తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు..

# ఖమ్మం జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో నాగులవంచ విద్యార్థుల ప్రతిభ..

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 19(తెలంగాణ ముచ్చట్లు)



ఖమ్మం జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అన్ని విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి ఘన విజయం సాధించారు.వ్యాసరచనలో డి. హాసిని, పోస్టర్ పెయింటింగ్‌లో బి. ఇందు, రంగోళిలో బి. ఇందుమతి ప్రథమ స్థానాలు పొందారు. క్విజ్ పోటీల్లో ఎం. రాకేష్, జి. గణేష్, ఏ. గంగోత్రి బృందం ప్రథమంగా నిలిచింది.గ్రూప్ డాన్స్ విభాగంలో నాగవేణి, నివేదిత, అఖిల, శ్రీవిద్య, కార్తిక, వెన్నెల బృందం విజయం సాధించింది.విజేత విద్యార్థులకు కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు, షీల్డులను బహుకరించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు కళాశాలలో క్రమశిక్షణతో పాటు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అలాగే శీతాకాల ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న 50 మంది విద్యార్థులకు క్యాంపు సర్టిఫికెట్లు అందజేశారు.

కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ జి. మల్లయ్య మాట్లాడుతూ విద్యతో పాటు సమాజ సేవను కూడా అభ్యసించి సేవా భావన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్టూడెంట్ కౌన్సిలర్ వెంకటరెడ్డి క్రమశిక్షణతో నిరంతర విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆళ్ల వరప్రసాద్, ఎస్. కె. అయూబ్, ఐ. కృష్ణార్జున రావు, సిహెచ్. శ్రీనివాస్ రావు, ఎం. రాంబాబు, బి. నాగేశ్వరరావు, ఎం. వీరాంజనేయులు, కే. ఐలేశ్వర్, ఉష, యశోద, వేణుగోపాల్, సాయిచరణ్, సూరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మి, సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- 95 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేత
- ఎమ్మెల్యే మట్టా రాగమయి.

సత్తుపల్లి, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. తల్లాడ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) చెక్కులను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. మండలంలోని 95 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.95,11,020 విలువైన చెక్కులను అందజేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న 61 మంది లబ్ధిదారులకు రూ.16,26,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ద్వారా తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, తల్లాడ తహసీల్దార్ టి. కర్ణాకర్ రెడ్డి, ఆర్ఐ కాజా మొయిద్దీన్, మండల నాయకులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శివాజీ జయంతి ర్యాలీలులో పాల్గొన్నారు

- ఉప్పల్, మల్కాజిగిరి, ఆల్వాల్ ప్రాంతాల్లో ఉత్సాహభరితంగా నిర్వహణ

మల్కాజిగిరి, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):

ఈటల రాజేందర్ మల్కాజిగిరి ఎంపీగా ఉప్పల్ పరిధిలోని సైనిక్‌పూరి, మల్కాజిగిరి ఆర్కే పురం, ఆల్వాల్ ప్రాంతాల్లో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ర్యాలీలలో పాల్గొన్నారు. ముందుగా ఉప్పల్ సైనిక్‌పూరిలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ ఆర్.కె. శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఎన్వి ఎస్ఎస్ ప్రభాకర్, రజినీకాంత్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, ప్రసన్న, చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మల్కాజిగిరి ఆర్కే పురంలో నిర్వహించిన ర్యాలీలో కూడా ఎంపీ పాల్గొని శివాజీ మహారాజ్ సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆదిత్య, గోపు రమణ రెడ్డి, ప్రసన్న, అంజలి, సాయి తదితరులు హాజరయ్యారు.ఆల్వాల్‌లో జరిగిన శివాజీ జయంతి ర్యాలీలో కూడా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని యువత శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ డివిజన్ ప్రెసిడెంట్ కార్తీక్ గౌడ్, మచ్చ బొల్లారం డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, భర్తపూడి శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, అవినాష్, మల్లికార్జున్ గౌడ్, లక్ష్మణ్, అనిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. మూడు ప్రాంతాల్లో నిర్వహించిన శివాజీ జయంతి ర్యాలీలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా కొనసాగాయి.





## మల్లాపూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు

మల్లాపూర్, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):

శ్రీ చత్రపతి మరాఠా సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు నిర్వహించబడ్డాయి.ప్రభుత్వ పెద్దలతో పాటు బహుళ సంఖ్యలో ప్రజలు, యువత పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నెమలి అనిల్ కుమార్ శివాజీ మహారాజ్ విగ్రహానికి పుష్పమాలలను అర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐక్యశక్తి, ధైర్యం, ధర్మ పరిరక్షణ భావాలు వంటి శివాజీ మహారాజ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమేరుగానివి, దేశభక్తికి ప్రధాన మార్గదర్శకాలు అని అన్నారు. శివాజీ మహారాజ్ యొక్క త్యాగ బుద్ధి, న్యాయం మరియు స్వాభిమాన భావనలను యువత మరింతగా అంతర్గతీకరించుచేసుకోవాలి అని ఆయన భావాలు వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో కోయలకొండ రాజేష్, సూరజ్, కిట్టు నాయక్, సంజు నాయక్, శేషి, సురేష్, కృష్ణ, సంతోష్ మొదలైన వారు పాల్గొని శివాజీ మహారాజ్ ఆశయాలకు వినమ్రంగా నివాళులు అర్పించారు.



## ఘనంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

- కేక్ కట్ చేసిన మద్దినేని స్వర్ణకుమారి, తుంబూరు దయాకర్ రెడ్డి, తుమ్మల యుగేందర్ తదితరులు
- వందమంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు)

పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన భారీ కేక్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణ కుమారి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగేందర్, ఎదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పీ. అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ తదితరులు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాటల్లో నిబద్ధత, చేతల్లో పారదర్శకత కలిగిన గొప్ప నాయకుడు రఘురాం రెడ్డి గారని అన్నారు. ఎంపీ పదవిని ఒక బాధ్యతగా భావించి తన సమర్ధ నాయకత్వంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ అడ్డాలకు చెందిన 100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు.

*ఈ కార్యక్రమంలో...:* మార్కెట్ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, మాజీ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఓబిసి సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు లింగాల రవి కుమార్, వడ్డేబోయిన నరసింహారావు, చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీకళా రెడ్డి, మొగిలిచర్ల సైదులు, చింతమల్ల గురుమూర్తి, కరాటే వేణు, విప్లవ్ కుమార్, పలువురు కార్పొరేటర్లు, సర్పంచ్ లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి న్ ఎస్ ఎస్ అమలు

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు)



ఫిబ్రవరి 25 నుండి మార్చి18 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 66 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించనునట్లు తెలిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

శుక్రవారం- 20 - ఫిబ్రవరి 2026

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# యువత సన్మార్గంలో నడవాలి -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి,ఫిబ్రవరి19(తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి హాజరై శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత సన్మార్గంలో నడిచి శివాజీ మహారాజ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. మనమందరం సన్మార్గాన్ని అనుసరించినప్పుడే ఆయన ఆశయాలు నెరవేరుతాయని పేర్కొన్నారు.గొప్ప యోధుడైన ఛత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని తెలిపారు. కులమత భేదం లేకుండా స్త్రీలను గౌరవించిన ఆయన ఆదర్శాలను అనుసరించాలని సూచించారు.జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించడం మాత్రమే కాకుండా సమాజంలోని దురాచారాలను నిర్మూలిస్తూ నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రమేష్, జిల్లా యువజన అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, కోట్ల రవి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



- కీసరగుట్టలో హుండీ ఆదాయం రూ.92.70 లక్షలు
- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తుల భారీ కానుకలు
- గతేడాదితో పోలిస్తే పెరుగుదల

**కీసరగుట్ట, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆరు రోజులపాటు ఘనంగా నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను గురువారం దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు.ఈ లెక్కింపులో హుండీ ద్వారా మొత్తం రూ.92,70,762 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఛైర్మన్ తటాకం వెంకటేశ్ శర్మ, ఈఓ సుధాకర్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి రూ.20,801 ఆదాయం పెరిగిందని వెల్లడించారు.హుండీ లెక్కింపు కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి భక్తుల విశేష స్పందన కారణమని అధికారులు పేర్కొన్నారు.

# భారత సముద్ర గర్భాన్ని టార్గెట్ చేసిన గూగుల్..కొత్తగా అమెరికా-భారత్ కనెక్ట్

ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రముఖ సాంకేతిక సంస్థ గూగుల్ భారత్‌ను కేంద్రంగా చేసుకుని విస్తృత మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రణాళికను ప్రకటించింది. సముద్ర గర్భంలో అధిక సామర్థ్యం గల సమాచార ప్రసార కేబుళ్లు ఏర్పాటు చేసి భారత్‌ను అమెరికా సహా పలు దేశాలతో నేరుగా అనుసంధానించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. సంస్థ ప్రధాన అధికారి సుందర్ పిచాయ్ న్యూఢిల్లీలో జరిగిన కృత్రిమ మేధస్సు శిఖరాగ్ర సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుసుకుని సాంకేతిక సహకారం, భవిష్యత్ అభివృద్ధి దిశపై చర్చించారు. ఈ ప్రణాళికలో భాగంగా మూడు ప్రధాన సముద్ర గర్భ మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా భారత్‌ను సింగపూర్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాలతో అనుసంధానించనున్నారు. అదేవిధంగా అమెరికా, భారత్ మరియు దక్షిణ అర్ధగోళ ప్రాంతాలను కలుపుతూ నాలుగు ఆప్టికల్ తంతు మార్గాలు నిర్మించనున్నారు.

విశాఖపట్నం నుంచి దక్షిణాఫ్రికా, సింగపూర్ దేశాలకు నేరుగా సమాచార తంతువులు ఏర్పాటు చేయడం ద్వారా తూర్పు తీర నగరాన్ని అంతర్జాతీయ సముద్ర గర్భ ద్వారంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు ముంబై, చెన్నై ప్రాంతాల్లోనే ప్రధాన కేబుల్ దిగుబడులు ఉండగా, విశాఖపట్నం చేరికతో భౌగోళిక విస్తరణతో పాటు సమాచార భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పశ్చిమ తీరంలో ముంబై నుంచి పశ్చిమ ఆస్ట్రేలియా వరకు కొత్త మార్గం ఏర్పాటు చేయడం ద్వారా ప్రస్తుత వ్యవస్థకు మరింత బలం చేకూరనుంది.

అధిక సామర్థ్యం గల సముద్ర గర్భ కేబుళ్లు ఏర్పడటంతో వేగవంతమైన, తక్కువ వ్యయంతో కూడిన అంతర్జాల సేవలు విస్తరించనున్నాయి. దీని ద్వారా ఉత్పాదకత, వాణిజ్యం, ఆర్థిక వృద్ధికి గణనీయమైన ఊతం లభిస్తుందని సంస్థ వెల్లడించింది.

ఈ ప్రాజెక్టులతో పాటు ప్రజా సేవల మెరుగుదల కోసం సుమారు ముప్పై మిలియన్ అమెరికా డాలర్లు, శాస్త్రీయ పరిశోధనలకు మరో ముప్పై మిలియన్ అమెరికా డాలర్లు వెచ్చించనున్నట్లు సంస్థ తెలిపింది. అలాగే కృత్రిమ మేధస్సు రంగంలో స్థానిక నమూనాల అభివృద్ధి కోసం గూగుల్‌కు చెందిన పరిశోధనా విభాగం భారత ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాన్ని ప్రారంభించనుంది.

# జయంతి వైభవంగా నిర్వహించి జాతీయ గుర్తింపు సాధించాలి

**హన్మకొండ,ఫిబ్రవరి19(తెలంగాణముచట్లు):**

భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మికతను, గురువులను ఒక వరంగా భావిస్తారు. వివిధ మతాలు, కులాలు, జాతులు తమదైన కోణంలో ఆధ్యాత్మిక సంపదను అభివృద్ధి చేసుకున్నాయి. అన్ని నదులు సాగరంలో కలిసినట్టే, అన్ని ప్రార్థనలు చివరకు ఒకే దైవాన్ని చేరుతాయి. గురువు మనకు జ్ఞానమార్గాన్ని చూపి దైవాన్ని చేరే నిచ్చెన వంటివాడు. అందుకే తన వచనాలలో దైవం, గురువు ఇద్దరూ ప్రత్యక్షమైనా ముందుగా గురువునే నమస్కరిస్తానని పేర్కొన్నారు.

సాధు-సంతులు వారు పొందిన జ్ఞానాన్ని తమదైన శైలిలో సమాజానికి, తమకు జన్మనిచ్చిన జాతికి పంచుతారు. బంజారా ఆధ్యాత్మిక పరంపరలో అనేక గురువులు సమాజాన్ని సన్మార్గంలో నడిపించి ఆధ్యాత్మిక దిక్సూచులుగా నిలిచారు. ఆ పరంపరలో ప్రముఖ



స్థానం పొందిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ఆయన బోధనలు నీతి, నిజాయితీ, ఐక్యత, సేవాభావం వంటి విలువలను బలపరుస్తాయి.

బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు అవతరించిన సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి తండా, ప్రతి పట్టణంలో వైభవంగా నిర్వహించడం ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించాల్సిన అవసరం ఉంది. జాతీయ స్థాయిలో తగిన గుర్తింపు లభిస్తే బంజారా సమాజ సమస్యల పరిష్కారానికి మరింత బలం చేకూరుతుంది. బంజారా జాతి బిడ్డగా, మాజీ లోకసభ సభ్యునిగా అజ్మీర సీతారాం నాయక్ కేంద్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు, సంబంధిత మంత్రులను కలిసి నివేదిక సమర్పించినట్లు తెలిపారు.

భోగ్ భండారో వంటి దైవభక్తి కార్యక్రమాలలో ప్రతి బంజారా సోదర-సోదరీమణులు కుటుంబ సమేతంగా పాల్గొని ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. మన జాతి ఐక్యతే మన బలం. మన సంస్కృతి, మన భాష, మన ఆధ్యాత్మిక వారసత్వం మన గర్వకారణం. తండా నుండి దేశ రాజధాని వరకు మన స్వరం మార్మోగాలని, యువత ముందుకు వచ్చి జాతి గౌరవాన్ని కాపాడాలని ఆకాంక్షించారు."ఐక్యతే శక్తి" అనే మహావాక్యంతో సమైక్యంగా ముందుకు సాగితే బంజారా జాతికి తగిన గౌరవం, గుర్తింపు తప్పక లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్యా యత్నం..చికిత్స పొందుతూ మృతి

- మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

ఆర్థిక ఇబ్బందులతో నిరాశకు గురై ఆత్మహత్యాయత్నం చేసి, చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధి వెంకటేశ్వర నగర్, మీర్పేట్ హెచ్ బి కాలనీ,కి చెందిన రేణుకుంట్ల అనిల్ కుమార్ (48), నిరుద్యోగి, గత కొన్ని రోజులుగా ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ నెల 14న మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మౌలా అలీ జవహర్ నగర్‌లోని తన సోదరుల ఇంటికి వెళ్లిన ఆయన, రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో మద్యం సేవించిన స్థితిలో కూరగాయల కత్తితో తన కడుపు కుడి వైపున తాను తానే పొడుచుకున్నాడు.తీవ్ర రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఈసీఐఎల్ ప్రాంతంలోని మరో ఆసుపత్రికి మార్చారు. అయితే చికిత్స పొందుతూ ఫిబ్రవరి 19న మధ్యాహ్నం 12:18 గంటల సమయంలో ఆయన మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.ఈ విషయమై మృతుడి భార్య రేణుకుంట్ల మానస వీణ అనిల్ కుమార్ మల్కాజ్గిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా, మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 159/2026గా కేసు నమోదు చేశారు.భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్ఎస్) చట్టం సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఘటనపై పోలీసులు మరింత విచారణ కొనసాగిస్తున్నారు.



# తాటికాయలలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ధర్మసాగర్,ఫిబ్రవరి19(తెలంగాణ ముచ్చట్లు):**
మండలంలోని తాటికాయల గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో జై శివాజీ నినాదాలు మారుమోగాయి. గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల యువకులు పండ్లు పంపిణీ చేశారు. పెసర వెంకటేష్, పెసర తిరుపతి, చల్ల శివకృష్ణ, నలుబాల సర్వేశ్వర్, నలుబాల కుమార్, నలుబాల ప్రసాద్, దువ్వల గౌతం తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.





# భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మికత ఒక వరం

- సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపి
- అజ్మీర సీతారాం నాయక్

**హన్మకొండ,ఫిబ్రవరి19(తెలంగాణ ముచ్చట్లు):**

భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మికతను, గురువులను ఒక వరంగా భావిస్తారు. వివిధ మతాలు, కులాలు, జాతులు తమదైన కోణంలో ఆధ్యాత్మిక సంపదను అభివృద్ధి చేసు కున్నాయి. అన్ని నదులు సాగరంలో కలిసినట్టే, అన్ని ప్రార్థనలు చివరకు ఒకే దైవాన్ని చేరుతాయి. గురువు మనకు జ్ఞాన మార్గాన్ని చూపి దైవాన్ని చేరే నిచ్చెన లాంటివాడు. అందుకే కబీర్దాస్ తన వచనాలలో "దైవం గురువు ఇద్దరూ ప్రత్యక్షమైనా, మొదట గురువునే నమస్కరిస్తాను" అని పేర్కొన్నారు.



సాధు-సంతులు వారు పొందిన జ్ఞానాన్ని తమదైన శైలిలో సమాజానికి, తమకు జన్మనిచ్చిన జాతికి పంచుతారు. అనేకమంది బంజారా ఆధ్యాత్మిక గురువులు బంజారా సమాజాన్ని సన్మార్గంలో నడిపి జాతికి ఆధ్యాత్మిక దిక్సూచి లా నిలిచారు. అయినప్పటికీ జాతీయ స్థాయిలో సరైన గుర్తింపు లేకపోవడం వల్ల బంజారా సమాజం దేశవ్యాప్తంగా అనేక సమస్యలను ఎదుర్కొంటోంది.

15022026 న బంజారా జాతిని సన్మార్గంలో నడిపించు టకు అవతరించిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి తండా, ప్రతి పట్టణంలో అతి వైభవంగా నిర్వహించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించాలని నేను సూచిస్తున్నాను.

బంజారా జాతి బిడ్డగా, ఆచార్యునిగా, మాజీ లోకసభ సభ్యునిగా, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని మన లోకసభ సభ్యులతో సంబంధిత మంత్రులను కలిసి నివేదిక సమర్పించాము.

ఈ భోగ్ భండారో దైవభక్తి పుణ్య కార్యక్రమంలో ప్రతి బంజారా సోదర-సోదరీమణులు కుటుంబ సమేతంగా పాల్గొని ఆశీస్సులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మన జాతి ఐక్యతే మన బలం. మన సంస్కృతి, మన భాష, మన ఆధ్యాత్మిక వారసత్వం మన గర్వకారణం. తండా నుండి దేశ రాజధాని వరకు మన స్వరం మార్మోగాలి. యువత ముందుకు వచ్చి జాతి గౌరవాన్ని కాపాడాలి. సమైక్యంగా, సంఘటితంగా ముందుకు సాగితే బంజారా జాతికి తగిన గౌరవం, గుర్తింపు తప్పక లభిస్తుంది. "ఐక్యతే శక్తి" అనే మహావాక్యంతో మనమంతా కలసి జాతి అభ్యున్నతికి కట్టుబడుదాం.

## ఎయిర్‌టెల్ వినియోగదారులకు షాక్.. పర్‌ప్లెక్సిటీ ప్రో ఆఫర్ నిలిపివేత

దేశంలోని ప్రముఖ దూరవాణి సేవల సంస్థ ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు ప్రకటించిన ప్రముఖ కృత్రిమ మేధస్సు ఆధారిత శోధన వేదిక పర్‌ప్లెక్సిటీ ప్రో ఉచిత వార్షిక సభ్యత్వ ఆఫర్‌ను నిలిపివేసింది. గత సంవత్సరం జూలైలో కోట్లాది వినియోగదారులకు భారీ విలువ గల ఈ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన సంస్థ, ఇప్పుడు కొత్త వినియోగదారులకు ఈ సదుపాయాన్ని పూర్తిగా నిలిపివేసినట్లు ప్రకటించింది.

సుమారు పదిహేడు వేల రూపాయల విలువైన వార్షిక సభ్యత్వాన్ని ఉచితంగా అందిస్తామని గతంలో వెల్లడించిన సంస్థ, ఫిబ్రవరి 18, 2026 తర్వాత ఈ ఆఫర్‌ను ముగించింది. జనవరి 16 లోపు ఆఫర్‌ను వినియోగించుకున్న వారికి మాత్రమే ఈ సేవలు కొనసాగనున్నాయి.

**పాత వినియోగదారులకు హెచ్చరిక**

ఇప్పటికే సభ్యత్వాన్ని ప్రారంభించిన వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. సేవలను కొనసాగించేందుకు అనువర్తనం ద్వారా చెల్లింపు వివరాలు లేదా రుణ కార్డు సమాచారం కోరుతున్నట్లు తెలుస్తోంది. ఉచిత కాలపరిమితి ముగిసిన తర్వాత స్వయంచాలకంగా రుసుము వసూలు అయ్యే అవకాశం ఉండటంతో, అవసరం లేని వారు ముందుగానే సభ్యత్వాన్ని రద్దు చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

**కొత్తగా సృజనాత్మక సేవల ఆఫర్**

పర్‌ప్లెక్సిటీతో భాగస్వామ్యం ముగియడంతో ఎయిర్‌టెల్ తన వినియోగదారుల కోసం అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మార్కెట్‌లో సుమారు నాలుగు వేల రూపాయల విలువ కలిగిన ఈ ప్రణాళికను ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ మరియు బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు పన్నెండు నెలల పాటు ఉచితంగా పొందవచ్చు. సంస్థకు చెందిన ధన్యవాదాల అనువర్తనం ద్వారా ఈ సదుపాయాన్ని పొందవచ్చని వెల్లడించింది.

# ఫాస్టాగ్‌లతో కొత్త స్కామ్..!
# పొరపాటునా చిక్కారో మీ అకౌంట్లు ఖాళీ




దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో, NHAI ఫాస్టాగ్ వార్షిక పాస్ సేవల పేరుతో ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నాయి. అనేక నకిలీ వెబ్‌సైట్‌లు అధికారిక ఫాస్టాగ్ సేవను అనుకరిస్తూ ప్రజల నుండి డబ్బు వసూలు చేస్తున్నట్లు గుర్తించబడింది. మోసగాళ్లు తమ వెబ్‌సైట్‌లను శోధన ఫలితాల్లో ఎక్కువగా కనిపించేలా సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్ మరియు ప్రకటనలను ఉపయోగిస్తున్నారు. "ఫాస్టాగ్ వార్షిక పాస్", "ఫాస్టాగ్ రీఛార్జ్" వంటి పదాల కోసం వెతికితే, ఈ నకిలీ సైట్లూ అధికారిక సైట్‌ల మాదిరే కనిపిస్తాయి. ఫలితంగా యూజర్లు మోసంలో పడ్డారు. నకిలీ వెబ్‌సైట్‌లు అధికారిక ప్లాట్‌ఫామ్‌ల లాగా రూపొందించి వినియోగదారులను ఆన్‌లైన్ చెల్లింపులు చేయమని ప్రోత్సహిస్తాయి. కొన్ని సందర్భాల్లో QR కోడ్ ద్వారా చెల్లించమని అడుగుతారు. చెల్లింపు తర్వాత వెబ్‌సైట్ లేదా ఫోన్ నంబర్ మూసివేయబడుతుంది, కాబట్టి వినియోగదారుకు ఎటువంటి సేవ అందదు. ఫాస్టాగ్ వార్షిక పాస్ సేవలను అధికారిక NHAI వెబ్‌సైట్, హైవే యాత్ర యాప్ లేదా ప్రభుత్వ బ్యాంకుల వెబ్‌సైట్/యాప్ ద్వారా మాత్రమే పొందడం అవసరం. లింక్‌పై క్లిక్ చేసే ముందు URL జాగ్రత్తగా తనిఖీ చేయాలి. తెలియని వెబ్‌సైట్‌లు లేదా QR కోడ్‌ల ద్వారా చెల్లింపులు చేయకూడదు. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్‌కు నివేదించాలి. ప్రభుత్వం తెలిపినట్లుగా, జాగ్రత్త మరియు అవగాహన మోసాల నుండి రక్షణకు అత్యంత ముఖ్యమైన మార్గం.

# మీకు క్రెడిట్ కార్డ్ ఉందా?
# అయితే వీటి గురించి తప్పక తెలుసుకోండి




క్రెడిట్ కార్డులు ఇప్పుడు అందరికీ అందుబాటులో ఉన్నా, వాటిపై సరైన అవగాహన లేకపోతే అప్పుల్లో చిక్కుకునే ప్రమాదం ఉంది. APR, వార్షిక ఫీజు, క్రెడిట్ లిమిట్, మినిమమ్ డ్యూ, బిల్లింగ్ సైకిల్, గ్రేస్ పీరియడ్ వంటి కీలక నిబంధనలను అర్థం చేసుకోవడం ద్వారా కార్డును సురక్షితంగా ఉపయోగించవచ్చు.

ఒకప్పుడు సంపన్నులకు మాత్రమే పరిమితమైన క్రెడిట్ కార్డులు నేడు సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చాయి. బ్యాంకులు విస్తృతంగా కార్డులు జారీ చేస్తుండటంతో వినియోగం పెరిగింది. సరైన అవగాహన లేకుండా వాడుతున్న వినియోగదారులు అనుకోకుండా అప్పుల ఊబిలో పడుతున్నారని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

APR: బిల్లును గడువు తేదీకి ముందే పూర్తిగా చెల్లించకపోతే మిగిలిన మొత్తంపై పడే వార్షిక వడ్డీ రేటును APR అంటారు. సాధారణంగా ఇది 36 శాతం నుంచి 42 శాతం వరకు ఉండొచ్చు. కొనుగోళ్లు, క్యాష్ అడ్వాన్స్‌లకు వేర్వేరు రేట్లు ఉంటాయి.

వార్షిక ఫీ మరియు క్రెడిట్ లిమిట్: కార్డు వినియోగానికి బ్యాంకులు వసూలు చేసే ఫీజును వార్షిక ఫీ అంటారు. కొన్ని కార్డుల్లో ఇది మాఫీ అవుతుంది. కార్డు ద్వారా ఖర్చు చేయగల గరిష్ఠ మొత్తాన్ని క్రెడిట్ లిమిట్ అంటారు. ఇది ఆదాయం, క్రెడిట్ స్కోర్ ఆధారంగా నిర్ణయించబడుతుంది.

మినిమమ్ డ్యూ: బిల్లులో చూపించే కనీస బకాయి మాత్రమే చెల్లిస్తే లేట్ ఫీజు తప్పించుకోవచ్చు, కానీ మిగిలిన మొత్తంపై అధిక వడ్డీ పడుతుంది. అందుకే పూర్తి బిల్లు చెల్లించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

బిల్లింగ్ సైకిల్ మరియు గ్రేస్ పీరియడ్: ప్రతి 28-31 రోజులకు బిల్లింగ్ సైకిల్ ముగియడంతో స్టేట్‌మెంట్ వస్తుంది. బిల్ తేదీ నుంచి డ్యూ డేట్ వరకు ఉన్న వ్యవధినే గ్రేస్ పీరియడ్ అంటారు. ఈ సమయంలో పూర్తి బిల్లు చెల్లిస్తే వడ్డీ పడదు.

## రూ.లక్షకు రూ.45 వేల లాభం..
# పోస్ట్ ఆఫీస్ అదిరిపోయే స్కీమ్




బ్యాంకులకు దీటుగా.. ప్రభుత్వ భరోసాతో పోస్ట్ ఆఫీస్ ఇప్పుడు లాభాల పంట పండిస్తోంది. కేవలం ఒక లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే ఐదేళ్లలో దాదాపు రూ.45 వేల లాభాన్ని పొందవచ్చు. చక్రవడ్డీ మ్యాజిక్‌తో పెట్టుబడిని సురక్షితంగా పెంచే ఈ పథకం ముఖ్యంగా సామాన్యులను ఆకర్షిస్తోంది.

పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ తరహాలో పనిచేస్తుంది. కేంద్ర ప్రభుత్వ హామీతో పెట్టుబడికి 100 శాతం భద్రత ఉంది. ఖాతాను కనీసం రూ.1,000తో ప్రారంభించవచ్చు. గరిష్ట పెట్టుబడిపై ఎటువంటి పరిమితి లేదు.

వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి: 1 సంవత్సరం 6.9%, 2 ఏళ్లు 7.0%, 3 ఏళ్లు 7.1%, 5 ఏళ్లు 7.5%. చాలా బ్యాంకులు 5 ఏళ్ల FDపై 6.5%-7% మాత్రమే ఇస్తున్న సమయంలో, పోస్ట్ ఆఫీస్ 7.5% వడ్డీ అందిస్తోంది.

వడ్డీని ప్రతి మూడు నెలలకు ఒకసారి లెక్కించి అసలు పెట్టుబడికి కలిపి మళ్లీ వడ్డీ లెక్కిస్తారు. దీని వల్ల సాధారణ వడ్డీ కంటే ఎక్కువ లాభం వస్తుంది. వడ్డీని వార్షికంగా సేవింగ్స్ అకౌంట్‌లో జమ చేసుకోవచ్చు లేదా మెచ్యూరిటీ వద్ద ఒకేసారి పొందవచ్చు. ఒక లక్ష రూపాయలను ఐదేళ్ల కాలపరిమితితో డిపాజిట్ చేస్తే వడ్డీ ఆదాయం రూ.44,995 వస్తుంది. మొత్తం పొందే మొత్తం రూ.1,44,995, అంటే సగం డబ్బు వడ్డీ రూపంలోనే అదనంగా లభిస్తుంది.

ఐదేళ్ల టైమ్ డిపాజిట్‌కు సెక్షన్ 80C కింద పన్ను మినహాయింపు లభిస్తుంది. సీనియర్ సిటిజన్లు, యువత, అందరికీ ఒకే రకమైన వడ్డీ రేట్లు వర్తిస్తాయి. సమీపంలోని ఏ పోస్ట్ ఆఫీస్‌లోనైనా ఖాతాను వెంటనే ప్రారంభించవచ్చు.

# ఏసీ Vs కూలర్.. సమ్మర్‌లో ఏది బెస్ట్..?




తెలుగు రాష్ట్రాల్లో వేసవి రాకముందే ఎండలు తీవ్రత పెంచుతున్నాయి. ఫిబ్రవరిలోనే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు గదులను చల్లగా ఉంచే పరికరాల కొనుగోలుపై ఆలోచిస్తున్నారు. గాలి చల్లబరిచే యంత్రం (ఏసీ) తీసుకోవాలా? లేక గాలి శీతలీకరణ పరికరం (కూలర్) సరిపోతుందా? అనే సందేహం చాలా మందిలో ఉంది. ధర, విద్యుత్ వినియోగం, నిర్వహణ, ఆరోగ్య ప్రభావం వంటి అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

మంచి నాణ్యత గల గాలి చల్లబరిచే యంత్రం కొనాలంటే కనీసం రూ.30,000 నుంచి రూ.75,000 వరకు వెచ్చించాల్సి ఉంటుంది. దీనికి అమరిక ఖర్చులు కూడా అదనంగా ఉంటాయి. మరోవైపు గాలి శీతలీకరణ పరికరాలు రూ.5,000 నుంచి రూ.15,000 లోపే అందుబాటులో ఉంటాయి. వీటికి ప్రత్యేక అమరిక అవసరం ఉండదు. తక్కువ బడ్జెట్ ఉన్న వారికి ఇది అనుకూల ఎంపికగా భావిస్తున్నారు.

ఒక టన్ సామర్థ్య గాలి చల్లబరిచే యంత్రాన్ని రోజుకు 10 గంటలు ఉపయోగిస్తే సుమారు 15 యూనిట్ల విద్యుత్ వినియోగమవుతుంది. యూనిట్ ధర రూ.10గా లెక్కిస్తే రోజుకు రూ.150, అంటే నెలకు సుమారు రూ.4,500 ఖర్చవుతుంది. గాలి శీతలీకరణ పరికరం గంటకు కేవలం 0.18 యూనిట్ల విద్యుత్ మాత్రమే వినియోగిస్తుంది. రోజుకు 10 గంటలు వాడినా నెలకు సుమారు రూ.540 మాత్రమే బిల్లు వచ్చే అవకాశం ఉంది. అంటే గాలి చల్లబరిచే యంత్రంతో పోలిస్తే ఇది దాదాపు ఎనిమిది రెట్లు తక్కువ ఖర్చు.

గాలి చల్లబరిచే యంత్రానికి ప్రతి సంవత్సరం సేవలందించాలి. గ్యాస్ నింపడం, వడపోత శుభ్రపరచడం వంటి పనులకు నిపుణుల సహాయం అవసరం. గాలి శీతలీకరణ పరికరం నిర్వహణ మాత్రం సులభం. ఇంట్లోనే శుభ్రపరచుకోవచ్చు. ఒక గది నుంచి మరో గదికి సులభంగా మార్చుకోవచ్చు.

గాలి చల్లబరిచే యంత్రంలో ఎక్కువసేపు ఉండటం వల్ల చర్మం పొడిబారడం, కళ్లకు ఇబ్బందులు కలగడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. గదిలోని గాలినే పునర్వినియోగం చేయడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారికి అసౌకర్యం కలగవచ్చు. గాలి శీతలీకరణ పరికరం బయటి గాలిని లోపలికి పంపుతుంది కాబట్టి తేమ కొంతమేర ఉంటుంది. అయితే నీటి ట్యాంకును ప్రతిరోజూ శుభ్రం చేయకపోతే దోమలు, క్రిములు పెరిగే ప్రమాదం ఉంది. గది పూర్తిగా మూసివేసి ఉండి, అధిక చల్లదనం అవసరమైతే గాలి చల్లబరిచే యంత్రం అనుకూలం. గాలి రాకపోకలు ఉండే గది అయితే తక్కువ ఖర్చుతో గాలి శీతలీకరణ పరికరం సరిపోతుంది. అవసరాలు, బడ్జెట్, వినియోగం దృష్ట్యా సరైన ఎంపిక చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# భారీ నష్టాలతో
# స్టాక్ మార్కెట్లు విలవిల...



అంతర్జాతీయంగా పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో దేశీయ షేర్ మార్కెట్లు గురువారం తీవ్ర పతనాన్ని నమోదు చేశాయి.

పెట్టుబడిదారులు అమ్మకాల బాట పట్టడంతో సూచీలు రెండు వారాల్లో ఎన్నడూ లేనంతగా క్షీణించాయి. ఒక్కరోజులోనే పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.7 లక్షల కోట్ల మేర ఆవిరైనట్లు అంచనా.

వ్యాపారం ముగిసే సమయానికి సెన్సెక్స్ సూచీ 1,236 పాయింట్లకు పైగా నష్టపోయి 82,498 స్థాయిలో ముగిసింది. నిఫ్టీ సూచీ 365 పాయింట్లు పడిపోయి 25,454 వద్ద స్థిరపడింది. ఫిబ్రవరి 1 తర్వాత ఇదే అతిపెద్ద ఒక్కరోజు పతనంగా మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.


అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిని పెంచడంతో పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతిన్నది. దీనికి తోడు బ్యాంకింగ్, వినియోగ వస్తువుల రంగాల్లో లాభాల స్వీకరణ జరగడం అమ్మకాల ఒత్తిడిని మరింత పెంచింది. కీలక మద్దతు స్థాయిని సూచీలు కోల్పోవడంతో సాంకేతికంగా కూడా అమ్మకాలు వేగవంతమయ్యాయని నిపుణులు తెలిపారు.

సెన్సెక్స్‌లోని 30 సంస్థల షేర్లన్నీ నష్టాల్లోనే ముగిశాయి. ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్ సంస్థల షేర్లు మూడు శాతం వరకు పడిపోయాయి. మధ్య తరహా సంస్థల సూచీ 1.59 శాతం, చిన్న తరహా సంస్థల సూచీ 1.27 శాతం మేర తగ్గాయి. రంగాలవారీగా రియల్ ఎస్టేట్, మీడియా, వాహన రంగాలు అత్యధికంగా రెండు శాతం వరకు నష్టపోయాయి.

మరోవైపు విదేశీ పెట్టుబడి సంస్థలు దేశీయ ఈక్విటీ మార్కెట్ నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నాయి. ఫిబ్రవరి తొలి పక్షంలోనే వారు సుమారు రూ.10,956 కోట్ల విలువైన సమాచార సాంకేతిక రంగ షేర్లను విక్రయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

అంతర్జాతీయ పరిస్థితులు, ముడి చమురు ధరల అస్థిరత సమీప భవిష్యత్తులో కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

## రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి...
# ఏఐ రంగంలో రిలయన్స్ గ్రూప్ సంచలనం



దేశంలో కృత్రిమ మేధస్సు రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రిలయన్స్ సమూహం భారీ పెట్టుబడి ప్రణాళికను ప్రకటించింది. రాబోయే ఏడు సంవత్సరాల్లో కృత్రిమ మేధస్సు రంగంలో రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ అధినేత ముకేశ్ అంబానీ వెల్లడించారు. ఈ పెట్టుబడి కేవలం వ్యాపార లాభాల కోసమే కాకుండా, దేశ నిర్మాణానికి దీర్ఘకాలిక ఆర్థిక విలువను సృష్టించేందుకేనని ఆయన స్పష్టం చేశారు.

కృత్రిమ మేధస్సు రంగంలో ప్రస్తుతం ప్రధాన సవాలు గణన వనరుల కొరత మరియు అధిక వ్యయం అని అంబానీ పేర్కొన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు జియో ఆధ్వర్యంలో మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు.

### గిగావాట్ స్థాయి దత్తాంశ కేంద్రాలు

జామ్‌నగర్‌లో గిగావాట్ స్థాయి కృత్రిమ మేధస్సుకు అనుకూలమైన దత్తాంశ కేంద్రాల నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు. 2026 సంవత్సరం ద్వితీయార్థంలో 120 మెగావాట్ల సామర్థ్యం అందుబాటులోకి రానుందని వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరింత విస్తరణకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

### హరిత విద్యుత్‌పై దృష్టి

సంస్థకు ఉన్న హరిత విద్యుత్ సామర్థ్యాన్ని వినియోగించి కృత్రిమ మేధస్సు రంగానికి తక్కువ వ్యయంతో శక్తి అందించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మరియు కచ్ ప్రాంతాల్లోని సౌర విద్యుత్ కేంద్రాల నుంచి దాదాపు 10 గిగావాట్ల హరిత శక్తి సిద్ధంగా ఉందని వెల్లడించారు. దీని ద్వారా శక్తి వ్యయాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకూ తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

### దేశవ్యాప్తంగా అంచు గణన వ్యవస్థ

దేశవ్యాప్తంగా అంచు గణన వ్యవస్థను ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంతాల వరకు కృత్రిమ మేధస్సు సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో వేగవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

అన్ని భారతీయ భాషల్లో ప్రపంచ స్థాయి కృత్రిమ మేధస్సు సామర్థ్యాన్ని సాధించడం తమ లక్ష్యమని అంబానీ పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు ఉద్యోగాలను తగ్గించదని, కొత్త నైపుణ్యాలతో కూడిన ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని భరోసా ఇచ్చారు. దేశంలోని నూతన సంస్థలు, సాంకేతిక విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలతో పాటు ప్రపంచ ప్రఖ్యాత సాంకేతిక సంస్థలతో భాగస్వామ్యంగా పనిచేస్తామని వెల్లడించారు. ఈ భారీ పెట్టుబడితో కృత్రిమ మేధస్సు శతాబ్దంలో భారత్‌ను ముందంజలో నిలిపే దిశగా రిలయన్స్ సమూహం కీలక అడుగు వేసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక




## బాల్క సుమన్... అప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా?

హైదరాబాద్,ఫిబ్రవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):

బాల్క సుమన్ వ్యవహారంపై ఎస్సీ కార్పొరేషన్ ఇపిస్థా పిడమర్తి రవి తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర మంత్రి వివేక్‌పై జరిగిన దాడి ఘటనలో అరెస్ట్ జరిగితే ప్రజాస్వామ్యం అన్యాయం జరుగుతోందని వ్యాఖ్యానించడం ఆశ్చర్యకరమని అన్నారు. గతంలో నమోదైన ఆరోపణల సమయంలో ఎందుకు అదే ప్రజాస్వామ్య విలువలు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు.
2018 ఎన్నికలకు ముందు ఇద్దరు దళిత మహిళలు చేసిన ఫిర్యాదు అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ కేసును మళ్లీ పునర్విచారణకు తీసుకోవాలని రాష్ట్ర పోలీసులను డిమాండ్ చేశారు. అప్పటి పరిణామాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికితీయాలని కోరారు. చట్టం ముందు అందరూ సమానులేనని, ఎవరికీ ప్రత్యేక మినహాయింపులు ఉండవని పేర్కొన్నారు.
మానకొండూరు నియోజకవర్గంలో ఇసుక సమస్యపై ఫిర్యాదు చేసిన దళిత యువకులపై జరిగిన చర్యలను కూడా ప్రస్తావిస్తూ, ఆ సంఘటనలపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే వారు గత ఘటనలపై కూడా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని వ్యాఖ్యానించారు.
అప్పట్లో ఫిర్యాదు చేసిన మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ వాదనలు మళ్లీ వినిపించాలని విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వం ఆ కేసును పునర్విచారణకు ఆదేశించాలని పిడమర్తి రవి కోరారు.

## 'కల్ట్'తో విశ్వక్ కొత్త ప్రయోగం.. ఒకే సినిమాతో 40 మంది నటుల ఎంట్రీ!

మాస్ కా దాస్‌గా గుర్తింపు పొందిన విశ్వక్ సేన్ మరోసారి దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం కల్ట్. ఇప్పటికే ఆయన తెరకెక్కించిన ఫలక్‌నుమా దాస్, దాస్ కా దమ్కీ చిత్రాలు మంచి స్పందన అందుకున్న నేపథ్యంలో ఈ సినిమాపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి.
ఉత్కంఠభరితమైన, సాహసోపేతమైన కథాంశంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ సినిమాతో ఏకంగా 40 మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేయడం విశేషంగా మారింది. కథానాయికగా గాయత్రి భరద్వాజ్ నటిస్తున్నట్లు సమాచారం.




వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి యువతను ఆకట్టుకునేలా కథను విశ్వక్ స్వయంగా రాసి తెరకెక్కించినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పోస్టర్లు సినిమాపై ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ చిత్రం టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.
ఈ చిత్రానికి కేజీఎఫ్ ద్వారా ప్రసిద్ధి చెందిన రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. సంభాషణలను ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ రాస్తున్నారు. సందీప్ కాకర్ల, కరాటే రాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, ఆంగ్లం, జపనీస్, స్పానిష్ భాషల్లో కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.
ఒకే సినిమాతో నలభై మంది కొత్త ముఖాలను పరిచయం చేయడం ద్వారా విశ్వక్ సేన్ మరో వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టినట్లు సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



## ఆ తెలుగు హీరోకే లిప్‌లాక్ ఇస్తా.. మిల్కీ బ్యూటీ సరదా వ్యాఖ్యలు

అభిమానులు ముద్దుగా "మిల్కీ బ్యూటీ" అని పిలుచుకునే తమన్నా భాటియా ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా గడుపుతోంది. తెలుగు, తమిళంతో పాటు హిందీ చిత్రాల్లోనూ నటిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. కథానాయికగా మాత్రమే కాకుండా ప్రత్యేక గీతాల్లోనూ మెప్పిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. కొన్ని సందర్భాల్లో ఆమె చేసిన ప్రత్యేక గీతాలే ఎక్కువ ప్రాచుర్యం తెచ్చిపెట్టినట్టు సినీ వర్గాలు చెప్పుకుంటున్నాయి.
తెలుగులో తక్కువ కాలంలోనే అగ్ర కథానాయికగా ఎదిగిన తమన్నా, 'శ్రీ' చిత్రంతో ప్రవేశించి, 'హ్యాపీ డేస్' సినిమాతో మంచి గుర్తింపు పొందింది. ఆ చిత్రం విజయవంతం కావడంతో వరుస అవకాశాలు ఆమెను వరించాయి. ప్రముఖ హీరోల సరసన నటిస్తూ కొన్నేళ్ల పాటు తెలుగు చిత్రసీమలో తనదైన స్థానాన్ని నిలబెట్టుకుంది. అనంతరం హిందీ చిత్రరంగంలోకి అడుగుపెట్టిన తర్వాత తెలుగులో అవకాశాలు కొంత తగ్గినట్టు ప్రచారం జరిగింది.
ఇటీవల ఓ సంభాషణ కార్యక్రమంలో ఆమె చేసిన సరదా వ్యాఖ్యలు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. ముద్దు సన్నివేశం చేయాల్సి వస్తే ఒక తెలుగు హీరోతోనే చేస్తానని చెప్పినట్లు పాత వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా పంచుకుంటున్నారు. ఆ హీరో మరెవరో కాదు విజయ్ దేవరకొండ అని అభిమానులు గుర్తుచేస్తున్నారు. ఆ వ్యాఖ్యలు సరదాగా చేసినవేనని ఆమె అభిమాన వర్గం చెబుతోంది.
ఇదిలా ఉండగా విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహం ఈ నెల 26న జరగనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో తమన్నా పాత వ్యాఖ్యలు మరోసారి చర్చకు దారితీశాయి.



## 'మిరాకిల్' సెట్స్‌లోకి హెబ్బా పటేల్

టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్న నటి హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న యాక్షన్ ప్రధాన చిత్రం మిరాకిల్ చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. వినూత్న కథాంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న దర్శకుడు ప్రభాస్ నిమ్మల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. గతంలో 'సత్య గ్యాంగ్', 'ఫైటర్ శివ' వంటి చిత్రాలతో తనదైన ముద్ర వేసుకున్న ఆయన, ఈసారి మరింత విభిన్నమైన యాక్షన్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.
ఇప్పటికే రెండు విడతల చిత్రీకరణ పూర్తయ్యింది. మూడో విడత చిత్రీకరణ ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. యాక్షన్, భావోద్వేగాలు, కుటుంబ నేపథ్యంలో సాగే అంశాలను సమతుల్యం చేస్తూ ఈ కథను రూపొందించినట్లు సమాచారం.
సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరోగా రణధీర్ భీసు నటిస్తుండగా, సీనియర్ నటులు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర ప్రతినాయకుడిగా పరిచయం అవుతున్నారు. అలాగే ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.
ఈ చిత్రానికి కథ, మాటలు, కథనం మాత్రమే కాకుండా సంగీతాన్ని కూడా స్వయంగా ప్రభాస్ నిమ్మల అందించడం విశేషం. యాక్షన్ ఘట్టాలను ప్రత్యేకంగా రూపకల్పన చేస్తున్నట్లు నిర్మాతలు చెబుతున్నారు. భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్న పోరాట సన్నివేశాలు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.
హెబ్బా పటేల్ ఈ చిత్రంలో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్ర కావడంతో ఆమె అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. కథలో మలుపులు, భావోద్వేగ సన్నివేశాలు, ఉత్కంఠభరిత ఘట్టాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని చిత్రబృందం చెబుతోంది.
మొత్తంగా యాక్షన్, భావోద్వేగాలు, వినోదం మేళవింపుతో తెరకెక్కుతున్న "మిరాకిల్" చిత్రం విడుదలైన తర్వాత బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని సాధిస్తుందో అన్న ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA.Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in